# ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన

- అంగన్వాడీ, సఖి కేంద్రాల ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** జనగామ మండలంలోని అడవి కేశ్వాపూర్ గ్రామ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలను

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

బుధవారం | 1 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 8





# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక భరోసా
- ఉచిత బస్సు ప్రయాణం వెలకట్టలేనిది
- మహిళా సంఘాలే అసలైన శక్తికి నిదర్శనం
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని,ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతుందని జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.మంగళ వారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం – ఉత్సవాలు 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 29 నాటికి 290కోట్ల ప్రయాణాల ద్వారా సుమారు 10వేల కోట్ల రూపాయల ప్రయాణఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిర పడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ములుగు జిల్లాలో ఇప్పటివరకు 1.90 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు 133.25 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని స్పష్టం చేశారు.సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం పథకాలను రూపొందిస్తుందని,వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా కూలీ పనులు చేసుకునే వారు,

మిగతా 2 లో...



## అక్రమ సంబంధం కోసం
# అమానుషం..

**భార్య ఇద్దరు బిడ్డల హత్య! ఆత్మహత్య అనేది మిస్టరీ!**

**చెన్నారావుపేట మార్చి 31 (ప్రజా జ్యోతి)** అక్రమ సంబంధం మోజులో ఓ వ్యక్తి కట్టుకున్న భార్యను కన్నబిడ్డలను అత్యంత దారుణంగా పొట్టనబెట్టుకున్నాడనీ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. హైదరాబాద్‌లోని మూసాపేట పరిసరాల్లో జరిగిన ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ ప్రవీణ్ పదహారు చింతల తండాకు చెందిన స్రవంతిని 14 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు వీరికి ఇద్దరు కుమారులు కొన్నేళ్లుగా సాఫీగా సాగిన వీరి సంసారంలో రెండేళ్ల క్రితం మరో మహిళ ప్రవేశించింది. ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకున్న ప్రవీణ్ భార్యను వేధించడం మొదలుపెట్టాడనీ ఈ క్రమంలో సదరు మహిళను రెండో వివాహం కూడా చేసుకున్నానీ అన్నారు దీంతో దంపతుల మధ్య గొడవలు ముదిరాయి. పెద్దల సమక్షంలో పలు మార్లు పంచాయతీలు

మిగతా 2 లో...

# వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- రైతుల కష్టాన్ని తగ్గించి వ్యవసాయ ఉత్పాద కథను పెంచేందుకే
- ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు
- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



2 లో...




## మహిళలకు ప్రయోజనం
# మహాలక్ష్మి పథకం

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు ₹10,000 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి పదివేల కోట్ల రూపాయల మేర ఆదా చేరుకోవడం పై హనుమకొండ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ,వరంగల్ రీజియన్

మిగతా 2 లో...

## వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**రాయపర్తి మార్చి 31 ప్రజా జ్యోతి** వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని పాలకుర్తిఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల కష్టం తగ్గించేందుకు మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ఆధునిక యంత్ర పరికరాల వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అవసరమైన సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాగే రైతు లు కొత్త సాంకేతిక పద్ధతులను అవలంబించి దిగుబడులను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమా లు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధు లు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. రైతులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతు తమకు అందించిన యంత్ర పరికరాలు వ్యవసాయ పనుల్లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం అమలు వంటి అంశాలను పర్యవేక్షించారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి, వారి చదువు స్థాయి, పాఠ్యాంశాలపై అవగాహన గురించి పలు ప్రశ్నలు వేసి పరీక్షించారు. మధ్యాహ్న భోజనం అమలుపై మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, ఆహార నాణ్యత, వంట విధానం, వంటశాల, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పాఠశాలల్లో అన్ని సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పోషకాహారం, సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. చిన్నారుల ఎత్తు, బరువు కొలతలను పరిశీలించి, వారి ఆరోగ్యస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోషకాహారం సరైన విధంగా అందుతుందా మెనూ ప్రకారం వంటలు తయారు చేస్తున్నారా, అనే విషయాలను కలెక్టర్ పర్యవేక్షించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆహార పదార్థాల నాణ్యత, వండే విధానం, పరిశుభ్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో ముఖ్యమని, అంగన్వాడీ సిబ్బంది బాధ్యతగా పని చేసి పిల్లలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. తదనంతరం జిల్లా కేంద్రంలో గల సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో సఖి కేంద్రంలో బాధిత మహిళలకు అందిస్తున్న కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. సేవలు సమయానికి, సమర్థవంతంగా బఅందుతున్నాయా, సఖి కేంద్రానికి ఎలాంటి కేసులు వస్తున్నాయి, వచ్చిన కేసులకు ఎలా కౌన్సిలింగ్ ఇస్తున్నారు అని సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు అందిస్తున్న కౌన్సెలింగ్, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించే విధంగా సిబ్బంది పని చేయాలని తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి





(మొదటి పేజీ తరువాయి...)

మధ్యతరగతి మహిళలు మరియు ఉద్యోగినులు ఎంతో లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు.గతంలో దూర ప్రాంతాల్లో ఉన్న బిడ్డలను చూడాలంటే ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించేవాళ్లమని, ఇప్పుడు రూపాయి ఖర్చు లేకుండా సాఫీగా ప్రయాణం చేస్తున్నామని ఒక లబ్ధి పొందిన మహిళ తనతో సంతోషాన్ని పంచుకుందని గుర్తు చేశారు.మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ త్వరలోనే సోలార్ యూనిట్లు,పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మాట్లాడుతూ..దేశంలో ఎక్కడాలేని విధంగా కేవలం ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గర్వకారణమని, దీనివల్ల వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకోగలిగారని హర్షం వ్యక్తం చేశారు.మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్ర కళ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, డిఆర్డీఓ శ్రీనివాస్,ఆర్టీసీ డిఎం.రవి చందర్,అడిషనల్ డిఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రయోజనం మహాలక్ష్మి పథకం



(మొదటి పేజీ తరువాయి...)

ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళ ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు, బహుమతులతో సత్కరించారు. వారిలో మల్లికుదుర్ల నుండి హనుమకొండకు ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థిని బి కావ్య, స్వీపర్‌గా పనిచేస్తూ ప్రయాణించే పి భాగ్య, వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే ఎస్ హైమావతి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు రంజనా, ఖమ్మం నుండి వైద్య సేవల కోసం నిత్యం ప్రయాణించే జి రుక్మిణిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ పుప్పాల అర్పిత, సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## అక్రమ సంబంధం కోసం అమానుషం..





(మొదటి పేజీ తరువాయి...)

జరిగినా ప్రవీణ్ పద్ధతి మార్చుకోలేదు. రెండు రోజుల క్రితం నర్సంపేటలో జరిగిన పంచాయతీలో.. ఇకపై గొడవలు పడనని బాధ్యత నాదేనని బాండ్ పేపర్ రాసి ఇచ్చి భార్య పిల్లలను తీసుకెళ్లాడు.అయితే ఇది పక్కా పథకం ప్రకారమే జరిగినట్లు అనుమానం ఉందని స్రవంతి బంధువులు అన్నారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న ప్రవీణ్ మంగళవారం రాత్రి భార్యను చిత్రహింసలకు గురిచేసి ఉండొచ్చని అనంతరం బిర్యానీలో విషం కలిపి భార్య ఇద్దరు కుమారులకు తినిపించి చంపేశాడని ఎవరికీ అనుమానం రాకుండా వారిని ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడు అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.విషయం తెలిసిన స్రవంతి బంధువులు ఆగ్రహంతో ఊగిపోతూ మాణిక్యం తండాలోని ప్రవీణ్ ఇంటికి నిప్పు పెట్టారు. అక్కడ ఉద్రికత పరిస్థితి నెలకొనడంతో పోలీసులు సకాలంలో చేరుకొని పరిస్థితిని అదుపులోకి పోలీసుల విచారణలో ఇది హత్య ఆత్మహత్య అనేది తెలియాల్సి ఉంది ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.ఈ దర్యాప్తులో నెక్కొండ ఎస్సై మహేందర్, నర్సంపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తల్లి సహ పిల్లలు మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## రాయపర్తి మేజర్ గ్రామపంచాయతీలో దోమల నివారణకు ఫాగింగ్

- **సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి**



**రాయపర్తి మార్చి 31 ప్రజా జ్యోతి** రాయపర్తి మండల కేంద్రం లోని మేజర్ పంచాయతీలో మంగళవారం దోమల నివారణకు పంచాయతీ పరిసరాలతో పాటు గ్రామ పంచాయతీ 14 వార్డులలో పాగింగ్ చేయించినట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీటకజనీత వ్యాధుల నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఉద్దేశంతో గ్రామంలోని వార్డులలో మురికి కాలువలలో దోమలు నిలువలు ఉండే ప్రదేశాలలో దోమల వలన చికెన్ గునియా డెంగ్యూ మలేరియా లాంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా దోమల నివారణకు ఉపయోగించ ఫాగ్గింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్,కోరోబార్ రామచంద్రయ్య, సంపత్ ,రాజు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల, మార్చి 31,(ప్రజా జ్యోతి): పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. మంగళవారం పరకాల పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడికూడ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 65 మంది లబ్ధిదారులకు 65 లక్షల 7540 వేల రూ విలువగల కళ్యాణ లక్ష్మి మరియు 87 మంది లబ్ధిదారులకు 34 లక్షల 21వేయి రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా








5660 మందికి 40కోట్ల 39 లక్షల 38వేల 452 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామన్నారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది
- పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ






**ఆత్మకూరు, మార్చి 31 ( ప్రజాజ్యోతి) :** ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్ లో దామెర మరియు ఆత్మకూరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మరియు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 33 మంది లబ్ధిదారులకు 33 లక్షల 3828 విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులు, అలాగే 66 మంది లబ్ధిదారులకు 24 లక్షలా 43 వేల రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం గా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇప్పటివరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా 2797 మందికి 28 కోట్ల 24 వేల 452 రూ విలువగల కళ్యాణ లక్ష్మి, 2684 మందికి 9 కోట్ల 6 లక్షల 7వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భద్రకాళి దేవస్థానానికి 50 అడుగుల నూతన ధ్వజస్తంభం సిద్ధం



**హనుమకొండ, మార్చి31 (ప్రజా జ్యోతి):** భద్రకాళి దేవస్థానంకు నూతనంగా 50 అడుగుల ఎత్తైన ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు వేగవంతమయ్యా యి. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈవో శ్రీమతి రామాల సునీత అనుమతి తో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.భద్రాద్రి జిల్లా పాల్వంచ సమీపంలోని వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో, డీఎఫ్ఓ ఆదేశాల మేరకు ఫారెస్ట్ రేంజర్ అధికారి తుల్జా నేతృత్వంలో సుమారు 50 అడుగుల ఎత్తుతో నార వేప కర్రను ఎంపిక చేశారు. తెలంగాణ ప్రాంతంలో అరుదుగా లభించే ఈ ప్రత్యేక వృక్షం తో ధ్వజస్తంభాన్ని రూపొందిస్తున్నారు.భద్రకాళి దేవాలయ వ్యవస్థాపక అర్చకులు బండారి శేషయ్య ఆధ్వర్యంలో భద్రకాళి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కుమార్ రెడ్డి, మోత్కూరి మయూరి, రామేశ్వర్, పాలడుగుల ఆంజనేయులు, జరతి వెంకటేశ్వర్లు, ఓరుగంటి పూర్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరో 15 నుంచి 20 రోజుల్లో ధ్వజస్తంభాన్ని ఆలయానికి తరలించి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## డా. కాళీ ప్రసాద్ రావుకు ఘన సన్మానం



**పరకాల, మార్చి 31, (ప్రజా జ్యోతి):** పరకాల బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావును బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడై పార్టీలో చేరిన డా. కాళీ ప్రసాద్ రావు 2023 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు 40 వేల ఓట్లు సాధించారని తెలిపారు. ప్రజా సేవలో ఆయన చురుకైన పాత్రను గుర్తించి పార్టీ ఈ పదవి అప్పగించిందన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంతిలాల్, కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, మిడిదొడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఏపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వరంగల్‌ను క్రికెట్ హబ్‌గా తీర్చిదిద్దేలా టీసీఏ ప్రణాళికలు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. హనుమకొండలో నిర్వహించిన పత్రికా సమావేశంలో టీసీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడారు.వరంగల్‌లో ఆధునిక సదుపాయాలతో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టి, అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. జూన్–జూలై నెలల్లో తెలంగాణ స్టేట్ ప్రీమియర్ లీగ్, ఏప్రిల్ 12 నుంచి హైదరాబాద్‌లో గోల్డ్ కప్ సూపర్ లీగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హెచ్‌సీఏలో సుమారు రూ.660 కోట్ల నిధులపై సీఐడీ దర్యాప్తు కొనసాగుతోందని, అవినీతిపై చర్యలు తీసుకుని నిధులను రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సూరారం గ్రామపంచాయతీ నాలుగు షెడ్ల టెండర్ ఘన విజయం

- గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు
- గ్రామ సర్పంచ్ భాష బోయిన నీలా కొమురయ్య



**ఎల్కతుర్తి మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నాలుగు షెడ్లను లీజుకు ఇవ్వడానికి టెండర్ ప్రక్రియను గ్రామపంచాయతీ సర్పంచ్ భాష బోయిన నీల కొమురయ్య దురదృష్టి సామర్థమంతమైన న్యాయకత్వం పారదర్శక విధానంతో మార్చి 31/2026 న ఉదయం 10:00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ టెండర్ ప్రక్రియకు విశేష స్పందన లభించగా మొత్తం 8 మంది అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ నిర్ణయించిన ప్రారంభ ధర రూ.2,200 కాగా టెండర్ లో పాల్గొన్న అభ్యర్థులు పోటీగా ధరలను పెంచుతూ చివరకు రూ.2,700 కు ధర పలికారు దీంతో తుది నిర్ణయంగా ప్రతి షెడ్డు నెలసరి అద్దె రూ.2,700 గా ఖరారు చేస్తూ టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ టెండర్లలో బచ్చు రాజు, మొలుగూరి ప్రశాంత్, పులింటి సంపత్, వల్లాల రజితలు అత్యధిక ధర పలికి నాలుగు షెడ్ల టెండర్ను సొంతం చేసుకున్నారు. టెండర్ నిబంధనల ప్రకారం డిపాజిట్ గా రూ.5,000 మరియు రసీదు ఖర్చుగా రూ.1,000 చెల్లించాల్సి ఉండగా ప్రతినెల గ్రామపంచాయతీకి రూ.2,700 చొప్పున అద్దె చెల్లించాల్సి ఉంటుంది ఎంపికైన వారు వెంటనే కొంత మొత్తాన్ని చెల్లించి మిగిలిన మొత్తాన్ని నిర్ణయించిన గడువులో చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఒక సంవత్సరం కాలపరిమితితో అమల్లో ఉండే ఈ లీజుల ద్వారా గ్రామ పంచాయతీకి స్థిరమైన ఆదాయం లభించడమే కాకుండా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరుతుందని అధికారులు తెలిపారు. గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో పారదర్శకంగా టెండర్ ప్రక్రియను నిర్వహించిన సర్పంచ్ భాష బోయిన నీల కొమురయ్య నాయకత్వాన్ని గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. చివరగా సర్పంచ్ భాష బోయిన నీల కొమురయ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడం పరిశుభ్రత ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్. స్వప్న, ఉప సర్పంచ్ మేకల బాబు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని టెండర్ ప్రక్రియను విజయవంతం చేశారు.

# ఉద్యమ కారుల హామీలను నెరవేర్చాలి

- రాములమ్మ కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమ కారులు
- టియూఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా నాయకులు



**మల్హర్, మార్చి 31 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మానిఫేస్టోలో ఇచ్చిన హామీల అమలుపై శాసనమండలిలో ప్రస్తావించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ రాములమ్మ, విజయశాంతికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఉద్యమకారుల హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి ఆర్థికంగా, శారీరకంగా నష్ట పోయి అనేక ఇబ్బందులు పడుతున్న తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్సీ విజయశాంతికి ఉద్యమకారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, ఉద్యమ కారులు చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోంద్ర సారయ్య, వెంకటస్వామి, జునగరి పద్మ, మద్దుల విజయ, ఆకుల సదానందం, రాజేశం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎం.పీ నవనీత్ కౌర్ ను కలిసిన తెలంగాణ బీసీ ప్రజాసంఘం నాయకులు



**సంగెం, మార్చి 31 (ప్రజాజ్యోతి):** బీసీ మహిళలకు సబ్ కోటా గురించి మాట్లాడాలని ఎంపీ నవనీత్ కౌర్ కు బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భారత్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య, రాష్ట ప్రధాన కార్యదర్శి వాసం సురేష్, రాష్ట్ర కార్యదర్శి పాల రంజిత్ కుమార్, గుడికందుల వీరేశం, వరంగల్ నగర అధ్యక్షులు గొంగ్గొల సాంబయ్య, అల్లం కేదారి తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పరకాల గడ్డ పై కమలం జోరు

- రాష్ట్ర కమిటీలో డాక్టర్ పగడాల కాళిప్రసాదరావు కు చోటు



**సంగెం, మార్చి 31 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తనను డాక్టర్ పగడాల కాలిప్రసాద్ రావును నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామాచంద రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా పనిచేస్తున్న తనపై నమ్మకం ఉంచి, రాష్ట్ర స్థాయిలో కీలకమైన బాధ్యతను అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్లుగా పరకాల నియోజకవర్గ ప్రజలకు ప్రజా సేవలో ఉంటూ, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, మండల మరియు జిల్లా స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు నాయకులకు, మండల కార్యకర్తలకు అభిమానులకు కూడా ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రోహిరు గ్రామాన్ని మద్యపాన రహిత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

- "మన ఊరు – మన బాధ్యత"
- నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు అత్యంత అవసరం
- 99 రోజుల గ్రామ ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమం
- ఏటూర్ నాగారం ఎస్ ఐ మహేష్





**ఏటూర్ నాగారం మార్చి 31 ప్రజా జ్యోతి**

ఏటూర్ నాగారం మండలంలోని రోహిరు గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ అధ్యక్షతన "మన ఊరు – మన బాధ్యత" 99 రోజుల గ్రామ ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువత, గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. కార్యక్రమంనికి స్థానిక ఎస్ఐ మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోహిరు గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దుతూ, ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని ఎస్ఐ పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసుల పని చేస్తుందని, నేరస్తులను గుర్తించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూగ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, అన్ని రంగాల్లో రోహిరును ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. గ్రామ కమిటీ ఎన్నికఅధ్యక్షుడు అల్లంల చంటి. ఉపాధ్యక్షులు గట్టు బాలకృష్ణ. కమిటీ సభ్యులు. సోదరి గంగరాజు. బౌతు సురేష్. దుర్గం అర్జున్. కర్ణ బోయిన రాజశేఖర్. కొండ గొర్ల తిరుపతి. గాదె నర్సింలు. సోదరి రామయ్య. రాస కొండ రాకేష్. కోణం స్వామి. సుంకం రమేష్. అల్లంల మహేష్. దుర్గం లక్ష్మయ్య. గడబోయిన రంజిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది వార్డు సభ్యులు కొండగొర్ల తిరుపతి గజ్జల అంకుల్ డోంగిరి రామాంజలి రాజశేఖర్ సోదరి సరస్వతి రాజేష్ సూరం రమేష్ డోంగిరి రఘు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోదరి రామయ్య కొడగొర్ల పోచయ్య మండల వర్కింగ్ ప్రసిడెంట్ డోంగిరి మధుబాబు , ఇనుగాల హరిష్ బాబు , అల్లంల రమేష్ కొండగొర్ల నరసింములు సోదరి కుమార్ మూలకాల శ్రీను అల్లంల మహేష్ బుచ్చయ్య ఆకుదారి గంగాధర్ దుర్గం లక్షుమన్ గట్టు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఎం.ఈ. ఓ. కుమారస్వామి



**ప్రజాజ్యోతి–మొగుళ్ళ పల్లి (మార్చి 31)** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎం ఈ ఓ కుమారస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని వేములపల్లి జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేసిన గుర్రం రాజ్ దీప్ పదవీ విరమణ కార్యక్రమానికి ఎం ఈ ఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని వారి జీవితం ఆదర్శనీయమని పదవీ విరమణ తర్వాత కూడా వారి అనుభవం సమాజానికి అవసరమన్నారు. విధి నిర్వహణలో భాగంగా పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేసిన రాజ్ దీప్ తోటి ఉపాధ్యాయుల, విద్యార్థుల మన్ననలు పొందారని తెలిపారు. విద్యార్థుల మేధా శక్తిని పెంచే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. రాజ్ దీప్ 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు, విద్యాభివృద్ధికి ఎన్నో సేవాలందించారాని కొనియాడారు. ఉపాధ్యాయ జీవితం ఆదర్శప్రాయమైనదని ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడిని పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, విద్యార్థులు పూలామాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అరెల్ల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోచంపల్లి మమత, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర ను కలిసిన స్నేహ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి మర్చి 31** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా స్నేహ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్లకు కాంగ్రెస్ నాయకుల సన్మానం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (ప్రజా జ్యోతి)** శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నుకోబడిన దొడ్ల అశోక్ మరియు కుంభం పద్మ లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్ స్వగృహంలో వారిని శాలువాలతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దొడ్ల అశోక్ మరియు కుంభం పద్మ దేవస్థాన అభివృద్ధికి కృషి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి నియామకం ఈ ప్రాంతానికి గౌరవకరమైన విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్, అంబట్‌పల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, వెన్నెపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శివ రాజ్ , మోతె సాంబయ్య పాల్గొన్నారు.

# ప్రధమవర్ధంతికి హాజరైన మున్నూరు కాపు సంఘము నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 31** గణపురం మండలం చాతారాజు పల్లి గ్రామాలలో చాతారాజు రాధమ్మ ప్రధమవర్ధంతికి వారి ఇంటికి వెల్లి చాతారాజు రాధ మ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు అహల్య దీపక్ సుమలత శివ రామకృష్ణ స్వప్న నిరంజన్ చాతారాజు సక్కుబాయ్ గంగరాణి లను పరామర్శించిన మున్నూరుకాపు సంఘము రాష్ట్ర కార్యదర్శి జంగిలి శ్రీనివాసరావు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పెండేల సంపత్ వెంకటాపురం మాజీ ఎంపీపీ పెరుక నర్సింగరావు చాతారాజు పల్లి మాజీ సర్పంచ్ చాతారాజు శ్రీధరరావు బిఆరెస్ మండల నాయకులు పెరుక కోటేశ్వరరావు కాముటం ప్రభాకర్ భాస్కర్ విష్ణు మధు జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఫెర్టిలైజర్ డీలర్లతో అధికారుల సమావేశం

- రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- స్పష్టం చేసిన వ్యవసాయ శాఖ అధికారి నవీన్




వెంకటాపురం,మార్చి 31 (ప్రజాజ్యోతి): రాబోయే ఖరీఫ్ సీజన్లో ఎరువుల దుకాణాల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి నవీన్ అన్నారు.మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్రాపురం రైతు వేదిక వద్ద ఎరువుల దుకాణాల డీలర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల తహశీల్దార్ వేణుగోపాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఎరువుల నిల్వలు,విక్రయాల వివరాలను రిజిస్టర్లో పక్కాగా నమోదు చేయాలని డీలర్లకు సూచించారు.ఎరువుల విక్రయ కేంద్రాలలో వచ్చే వారం నుండి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతాయని,ఈ తనిఖీలకు డీలర్లు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ..ఎరువుల డీలర్లు తప్పనిసరిగా ఎరువుల నిల్వల యొక్క వివరాలు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు.ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.డీలర్లు మండల రైతులకు సకాలంలో ఎరువులను అందించేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎరువుల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## వడ్లకొండలో క్షుద్ర పూజల కలకలం..!

- మహిళ ఫోటోతో దారుణం
- పోలీసుల దర్యాప్తు వేగం





పర్వతగిరి, మార్చి 31 (ప్రజాజ్యోతి)వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో క్షుద్ర పూజల ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. గ్రామ శివారులోని కంఠమహేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న మర్రిచెట్టు కింద గుర్తుతెలియని వ్యక్తులు గ్రామానికి చెందిన ఓ మహిళ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఉంచి క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గుర్తించారు. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఒక మహిళ ఫోటోను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి చర్యలు చేయడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఎస్ఐ ప్రవీణ్ మాట్లాడుతూ బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, అక్కడ లభ్యమైన ఆధారాలను సేకరించాం. ఈ ఘటనకు సంబంధించి అనుమానితులపై విచారణ కొనసాగుతోంది. బాధ్యులైన వారిని త్వరలోనే గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామ ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని తెలిపారు.

## ఇప్పగూడెం ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలి

- తహశీల్దార్ కు ఫిర్యాదు చేసిన సిపిఎం నాయకులు



వెంకటాపురం,మార్చి 31 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని ఇప్పగూడెంలో అక్రమంగా నడుపుతున్న ఇసుక ర్యాంపును వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం మండల కమిటీ నాయకులు అన్నారు.మంగళవారం స్థానిక తాహశీల్దార్ వేణుగోపాల్ కు ఫిర్యాదు పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..గత ఏడాది ఇదే రోజులలో మండల పరిధిలోని ఇప్పగూడెం(జెడ్)సర్వే నెంబర్లు 25,26,27 విస్తీర్ణం 34.35 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు లంచాలకు కక్కుర్తి పడి ఖమ్మం పట్టణవాసి దాచేపల్లి సూర్యకుమారి,పాత్రాపురం నివాసి దూడ సుదర్శన్ రెడ్డి పేర్లతో అక్రమ పట్టాలు సృష్టించారని అన్నారు.ఇసుక ర్యాంపుకు అధికారులను తప్పుదోవ పట్టించి ర్యాంపు అనుమతులు గత ఏడాది పొందినప్పటికీ,ఈ విషయంపై సిపిఎం పార్టీ పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించి లంక భూములలో గిరిజనేతరులు ఎలా పట్టాలు పొందారని,అక్రమ ఇసుక ర్యాంపును వెంటనే నిలుపుదల చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేశామని అన్నారు.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి,ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు.1975 నుండి అంకన్న గూడెం లంక భూములలో సుమారు 400 ఎకరాలలో 130 మంది గిరిజన కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని,అట్టి భూములలో గిరిజనేతరులైన దూడ సుదర్శన్ రెడ్డికి,దాచేపల్లి సూర్య కుమారికి పట్టాదార్ పాస్ బుక్కులు తయారు చేసిన రెవెన్యూ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటే అనేక విషయాలు వెలుగు చూస్తాయని అన్నారు.గిరిజనులు సాగు చేస్తున్న భూములను కొల్లగొట్టేందుకు మండలంలో ఒక దళారి ముఠా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.పైన పేర్కొన్న ఇరువురి పట్టా పాస్ బుక్కులు బహిర్గతం చేయాలని అన్నారు.ఇసుక ర్యాంపులు అక్రమ పద్ధతిలో లక్షల రూపాయలు పోగేసుకోవాలని ఇసుక దళారులు అమాయక ఆదివాసుల భూములను అక్రమ పద్ధతిలో లాక్కుంటున్నారని మండిపడ్డారు.గిరిజనుల లంక భూములలో అక్రమ పట్టాలను పొందిన సుదర్శన్ రెడ్డి,సూర్య కుమారి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి,గొంది రమణయ్య,రైతులు కాంతారావు,వసంత తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి నల్లాల ఏర్పాటుకు పైపులైన్ పనులు ప్రారంభం



వెంకటాపురం,మార్చి 31 (ప్రజాజ్యోతి) :గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా మంచినీటి పైపులైన్ నల్లాల ఏర్పాటు కొరకు మంగళవారం వి ఆర్ కె పురం సర్పంచ్ డి.రమ్య కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.పంచాయతీ పరిధిలోని ఐదవ వార్డులో బద్ది శ్రీను ఇంటి దగ్గర నుండి టేకుల దామోదర్ ఇంటి వరకు,ఎడ్ల శివకుమార్ ఇంటి దగ్గర నుండి అంగాల రమేష్ ఇంటి వరకు పైప్ లైన్ నిర్మాణం చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ డి రమ్య మాట్లాడుతూ..వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి నల్లాలు లేని వీధి ఉండకూడదనే దృఢ సంకల్పంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.అలాగే ఆరు,ఏడు వార్డుల్లో కూడా మంచినీటి నల్లాలు కావాలని పాలకవర్గ సభ్యులు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు వారాల లోపు అక్కడ కూడా నల్లాల ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.గ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి సౌకర్యం లేని ప్రతి వీధిలో నల్లాల ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డర్రా దామోదర్,ఉప సర్పంచ్ పూనెం రాజేశ్వరి,వార్డు సభ్యులు సభక రమాదేవి,గార మంగ వేణి,సభక జ్యోతి,గ్రామస్తులు అట్టం సాయిబాబు,గారాపు వెంకటేశ్వర్లు,ఎరాల మల్లయ్య,బద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిరమల్ ఫైనాన్స్ బ్యాంక్ ని ప్రారంభించిన - రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట మార్చి 31(ప్రజా జ్యోతి) నియోజకవర్గం,నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన బ్రాంచ్ పిరమల్ ఫైనాన్స్ బ్యాంక్ ని ప్రారంభించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో బ్యాంక్ యాజమాన్యం, బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు,యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,రవీంద్రాచారి,మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి ,నల్లబెల్లి మండల ఉపాధ్యక్షులు గుర్రం నరేష్,అబ్బరబోయిన రాజు,తిమ్మాపురం శివ,తౌటం నిశాంత్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## బిసిలకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి అసెంబ్లీ పార్లమెంటు సీట్లల్లో బిసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలి..!

- తెలంగాణ బిసి ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్



సంగెం,మార్చి31(ప్రజాజ్యోతి);ఎన్నో ఏండ్లుగా వెనకబడుతున్న బీసీ ప్రజాని కాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని విద్యా,ఉద్యోగ,ఆర్థిక రంగాల్లో రావాల్సిన వాటా దేశంలో అత్యధికంగా ఉన్న బీసీలకు దక్కకుండా పోతుందని తెలంగాణ రాష్ట్ర బిసి ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భారత్ అన్నారు.మంగళవారం రోజున ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ...దేశంలో బిసి కులగణన చేపట్టాలని,బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి,రాష్ట్రాలలోని స్థానిక సంస్థలు అసెంబ్లీ పార్లమెంటు సీట్లల్లో బిసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని అన్నారు.కేంద్ర బడ్జెట్లో బిసిలకు కేటాయించే నిధులలో సరైన వాటాను కేటాయించాలని,బిసి మండల కమిషన్ బిసిల స్థితిగతుల మీద సూచించిన సిఫార్సులను అమలు చేయాలని,విద్యా,ఉద్యోగాలలో బిసిల వాటా బిసిలకు దక్కేలా కృషి చేయాలని,మహిళా బిల్లులో బిసి మహిళలకు వారి కోటా రిజర్వేషన్ ఇవ్వాలని,దేశంలో 60% ఉన్న జనాభాకు 27% మాత్రమే రిజర్వేషన్ ఉన్నవి జనాభా ప్రాతిపాదికన బిసి లకు దక్కాల్సిన రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసం సురేష్,రాష్ట్ర కార్యదర్శి పాల రంజిత్,రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం, నాయకులు గొగ్గల సాంబయ్య,అల్లం కేదారి తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## అడ్వకేట్ రాగల్ల శ్రీహరి ని సన్మానించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు

- గండి యాదగిరి



**లింగాల గణపురం, మార్చ్, 31 (ప్రజా జ్యోతి):** జనగామ జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ గా ఎన్నికైన లింగాల గణపురం మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ రాగల్ల శ్రీహరి ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండి యాదగిరి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్గా ఎన్నికవ్వడం మండలానికి గర్వకారణం అని జిల్లా స్థాయిలో ఉన్నత పదవులను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో లింగాల గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గట్ట గళ్ళ శ్రీహరి, వడిచెర్ల గ్రామ ఉపసర్పంచ్ గుగ్గిళ్ళ శ్రీకాంత్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ దండిగా మహేష్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఇంచార్జ్ దయ్యాల గణేష్, వార్డు మెంబర్ ఎర్రవెల్లి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నిబంధనల ప్రకారం ఇందన సేవలు అందించాలి

- ఎస్సై టీ.వీ.ఆర్.సూరి



**మంగపేట మార్చి 31 ప్రజాజ్యోతి** వినియోగదారులకు నిబంధనల ప్రకారం సేవలు అందించాలని మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి పెట్రోల్ బంక్ నిర్వాహకులకు సూచించారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని పెట్రోల్ బంక్ నిర్వాహకులతో మంగళవారం మంగపేట పోలీస్ స్టేషన్ లో మంగపేట సెకండ్ ఎస్సై శ్రీకాంత్ తో కలిసి ఎస్సై టీ.వీ.ఆర్.సూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై టీ.వీ.ఆర్.సూరి మాట్లాడుతూ పెట్రోల్ బంక్ పరిసరాలు పూర్తిగా కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మైనర్లకు బంకులలో పెట్రోల్ ఫిల్లింగ్ చేయకూడదని తెలిపారు. వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ చేయాలని, బాటిల్స్, డ్రమ్ములలో, ట్యాంకర్లలో ఫిల్లింగ్ చేయకూడదని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఫిల్లింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోల్ బంకుల ముందు లారీ, ఇతర వాహనాలను పార్కింగ్ చేయకూడదని, పెట్రోల్ బంకుల ముందు వాహనాలు పార్కింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, వాహనాల నిలిపితే వాహనదారులతో పాటు బంక్ యాజమాన్యంపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వినియోగదారులకు త్రాగునీరు సౌకర్యం, ఎయిర్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి, మంగపేట సెకండ్ ఎస్సై శ్రీకాంత్, మండలంలోని బంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ సేవల్లో పారదర్శకతను మరింత బలోపేతం చేస్తాం

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్ కలెక్టరేట్ మార్చి 31 (ప్రజా జ్యోతి):** తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పని తీరుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందిన ఫిర్యాదులపై సమీక్షించేందుకు, కార్మిక శాఖ అధికారులు, గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికుల నమోదు (రిజిస్ట్రేషన్), క్లెయిమ్ దరఖాస్తుల సమర్పణ, పరిశీలన, ఆమోద ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రక్రియలో మధ్యవర్తులు జోక్యం పెరుగుతుండటంతో నిజమైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. క్లెయిమ్ ల ప్రాసెసింగ్ లో ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, కార్మిక శాఖ అధికారులు మరియు గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతి నిధులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, క్లెయిమ్ల పరిశీలన ఆమోద ప్రక్రియను పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులు ఎటువంటి జోక్యం లేకుండా నేరుగా సంక్షేమ సేవలను పొందేలా వ్యవస్థను పునర్వ్యవస్థీ కరించాలని, ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయత ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు, ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆలం వెంకన్న ఆకస్మిక మృతి

- కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**కన్నాయిగూడెం, మార్చి 30( ప్రజా జ్యోతి ):** కన్నాయిగూడెం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆలం వెంకన్న అకస్మాత్తుగా మరణించడం పట్ల ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే సింగారం గ్రామానికి చేరుకున్న లక్ష్మణ్ బాబు, వెంకన్న భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ హఠాన్మరణం గ్రామానికి, పార్టీకి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో ఆలం వెంకన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి పూర్తి మద్దతు అందిస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, సింగారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడ్డం నరేందర్, మండల సీనియర్ నాయకులు కావిరి చినకృష్ణ, మాంచాల లక్ష్మీ నారాయణ, కావిరి సమ్మయ్య, వెంకటేశ్వర్లు, కాకులమర్రి ప్రదీప్ రావు, ములుగు జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, వావిలాల పోశయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కోసం ములుగు పోలీసుల ప్రత్యేక చొరవ

- ప్రజాసేవలో పోలీస్ శాఖ మరో ముందడుగు
- ఇంచర్లలో భారీ స్థాయిలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం
- 300 మందికి సేవలు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ( ప్రజాజ్యోతి) :** ములుగు డీఎస్పీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు మండలం ఇంచర్ల ఎంఆర్ గార్డెన్ లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్ లో భా గంగా మంగళవారం ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించా రు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు, డిఎస్పీ కిషోర్ కుమార్ సూచనలతో, సిఐ దారం సురేష్ పర్యవేక్షణలో ఎస్సైలు ఉపేందర్ రావు, చల్ల రాజు ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా. వేణుమాధవ్ వైద్య బృందం సహకారంతో సుమారు 300 మంది డ్రైవర్లు, వాహన యజమానులు, యువత, వృద్ధులు, గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేపించుకున్నారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం అవసరం అయిన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగింది. మరికొంత మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు సిఐ సురేష్, ఎస్సై ఉపేందర్ రావులు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై నిరంత రం శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదా లు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. శిబిరం నిర్వహణలో పోలీస్ సిబ్బంది, వైద్య బృందం సమన్వయంతో సేవలు అందించగా ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. కంటి వైద్య పరీక్ష శిబిరానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పీ కిషోర్ కుమార్ తోపాటు ములుగు సిఐ దారం సురేష్, ములుగు ఎస్సై యు. ఉపేందర్ రావు, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, ములుగు ఆర్టీఓ బీ. శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభమైన సాధారణ బడ్జెట్ సమావేశం

**నర్సంపేట మార్చి 31 (ప్రజా జ్యోతి )** నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అధ్యక్షతన, నర్సంపేట మున్సిపల్ కార్యాలయం లో ప్రారంభమైన 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి సాధారణ బడ్జెట్ సమావేశం. బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడు కోట్ల 39 లక్షల బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై వి గణేష్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యవస్థపై రైతులకు అవగాహన

- మైనర్ పిల్లలను పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం
- బాలల పరిరక్షణ అధికారి హరికృష్ణ



**వాజేడు, మార్చి 31, (ప్రజాజ్యోతి):** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిషేధ (నిర్మూలన), క్రమబద్ధీకరణ చట్టం -1986 (సవరణ చట్టం - 2016) పై జిల్లా బాలల పరిరక్షణ విభాగము, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సాధికారత బృందం ములుగు జిల్లా వాజేడు మండలం లోని వివిధ గ్రామాలలో మిర్చి తోటలలో, మిర్చి కల్లాల వద్ద పనిచేస్తున్న రైతులకు, కూలీలకు బాల కార్మిక వ్యవస్థ పై మంగళవారం కరపత్రాలను అందజేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ అధికారి ఎన్.హరికృష్ణ మాట్లాడుతూ ములుగు జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను సంపూర్ణంగా నిర్మూలించి, జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా చేయాలనే ధృడ సంకల్పంతో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ(సీతక్క), జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర ఆదేశాల మేరకు జిల్లాలో ముఖ్యంగా మిర్చి పండిస్తున్న గోదావరి పరివాహక ప్రాంతమైన వాజేడు మండలం లోని మిర్చి రైతుల తోటలవద్దకు వెళ్లి బాల కార్మిక నిషేధ, క్రమబద్ధీకరణ చట్టం పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు మైనర్ పిల్లలను ఏ పనిలో కూడా పెట్టుకోవద్దని, 15 నుండి 18 సంవత్సరాల లోపు వయస్సున్న(కౌమార దశ) పిల్లలను హానికరమైన పనుల్లో పెట్టుకోవడం పూర్తిగా నిషేధమని, మైనర్ పిల్లలను పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్య నేరమని, ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి 2 సంవత్సరాల జైలు లేదా 50వేల జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని, బాల కార్మిక నిషేధ చట్టంపై కరపత్రాలను అందజేసి రైతులకు వివరించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము కౌన్సిలర్ టి.సంధ్య, మహిళా సోషల్ వర్కర్ బి.జ్యోతి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఆర్.ప్రవంతి, వివిధ గ్రామాల రైతులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల నిల్వలపై అధికారుల సమీక్ష

- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : వ్యవసాయ అధికారి మహేష్ హెచ్చరిక



**కన్నాయిగూడెం, మార్చి 31( ప్రజా జ్యోతి ):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఇన్పుట్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి మహేష్, తహశీల్దార్ సయ్యద్ సర్వర్, డిప్యూటీ తహసీల్దార్ వై కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలను రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. వచ్చే వారం నుంచి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఎరువుల విక్రయ కేంద్రాల్లో తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో డీలర్లు పూర్తి సహకారం అందించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ అన్ని ఎరువుల డీలర్లు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు అందరూ సమన్వయంతో పనిచేసి మండలంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా కృషి చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కన్నాయిగూడెం మండలానికి చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ బడ్జెట్ సమావేశం

- పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పాలకుర్తి సారంగపాణి





**వర్దన్నపేట, మార్చి 31, ప్రజా జ్యోతి.** వర్దన్నపేట పురపాలక సంఘం కార్యాలయం లో మున్సిపల్ అంచనా బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశములో మున్సిపల్ బడ్జెట్ 2026- 27 సంవత్సరానికి సంబందించిన బడ్జెట్ ఆదాయ - వ్యయాలపై చర్చించడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ వర్దన్నపేట పట్టణ అభివృద్ధి కి మనందరం కలిసికట్టుగా డివిజన్ల అభివృద్ధికి కృషి చేసే విధంగా పనిచేయలి. ఏ డివిజన్లో ఏ సమస్య వచ్చినా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. పట్టణంలోని డ్రైనేజీ,పారిశుద్ధ్యం తోపాటు వేసవికాలం లో త్రాగునీటి సౌకర్యం కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కౌన్సిలర్లకు తెలిపారు. మున్సిపాలిటీ ఆదాయం 3917.31 కోట్లు కాగా వ్యయం 3914 పాటు 35 కోట్లు గా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ. సుధీర్ కుమార్, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపరావు, బానోతు జ్యోతి, గుజ్జ వీర రాఘవ రావు, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, చిలువేరు రమ,తుమ్మల అరుణ, సిలువేరు కుమారస్వామీ, తిరుపల్లి వాణి, మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక చేయూతనిస్తుంది

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట మార్చి 31 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం విజయవంతమైన సందర్భంగా నిర్వహించిన మహిళా సాధికారత సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూనే,మరోవైపు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ను ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేస్తోందని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ప్రయాణ ఖర్చుల రూపంలో సుమారు 10,000 కోట్ల రూపాయలు ఆదా చేస్తున్నామని, ఇది మహిళా సాధికారతకు నిదర్శనమని తెలిపారు.పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు ఏర్పాటు చేస్తున్నామని,డిపోల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్,ఆర్డీవో ఉమారాణి,ఎమ్మార్వో రవి,మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్,మున్సిపల్ కౌన్సిలర్స్,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు

## లింగగిరి అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ ఆకస్మిక తనిఖీ



**చెన్నారావుపేట మార్చి 31 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోనీ లింగగిరి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ మేడబోయిన రజిత కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషక ఆహార పదార్థాలు అర్హులకు సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. గర్భిణీలకు చిన్నారులకు మెనూ ప్రకారం పాలు గుడ్లు ఇతర పోషక విలువలు గల ఆహారాన్ని నాణ్యతతో అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగడి వేలం పాట

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామ సభ
- సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 31** ఏప్రిల్ 2 న గణపురం పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు అంగడి వేలం పాట నిర్వహించనున్నట్లు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శి. ఉమ్మల విజేందర్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు 2026-27 సంవత్సరానికి గాను ప్రతి సోమవారం జరిగే అంగడి వేలం పాటలో టెండర్ దక్కించుకునేవారు రూ.2లక్షలు డిపాజిట్ చేసి గ్రామపంచాయతీ రసీదు తీసుకోవాలన్నారు. టెండర్ లో పాల్గొనేవారు గ్రామపంచాయతీకి ఎలాంటి బాకీ ఉండవద్దన్నారు. అలాగే గ్రామపంచాయతీ ముందు ఉన్న నాలుగు షాపింగ్ కాంప్లెక్స్ షటర్లు ఉన్నాయని వాటికి కూడా వేలంపాట నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఉదయం 10 గంటలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై గ్రామ సభ ఉంటుందన్నారు. ఈ గ్రామ సభకు మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు. హాజరు కావాలన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాన్ని చేరిన తాడిచర్ల ఓసిపి









**మల్హర్, మార్చి 31 ప్రజాజ్యోతి :** 2005-26 సంవత్సరానికి గాను తాడిచర్ల ఓసిపి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరినట్లు వైస్ ప్రెసిడెంట్లు ప్రభాకర్ రెడ్డి కేఎస్ఎన్ మూర్తిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని, 100 శాతం ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని విజయవంతంగా సాధించి ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పినట్లు వారు తెలిపారు. ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో బొగ్గు వెలికితీత పనులు చేపడుతున్న ఈ మైన్ లో 2025-26 సంవత్సరానికి గాను 2.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఎమ్మార్ కంపెనీ ఎండి మహేష్ రెడ్డి కార్మికులను, అధికారులను, ఉద్యోగులను అభినందించినట్లు వారు తెలిపారు. ఇదే సమన్వయంతో ముందుకు సాగాలని కోరినట్లు తెలిపారు. అలాగే ప్రమాదాల రహిత మైన్ గా బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీస్ అవార్డుతో పాటు మైన్ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించినట్లు తెలిపారు. ఓసిపిలో పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

## పేదల దవాఖాన ఎంజీఎంలో

# "పైసా వసూల్"

- పట్టించుకోని జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ, ఎంజిఎం సూపరింటెండెంట్ ఎదులాపురం కార్తీక్



**వరంగల్ సిటీ, మార్చి 31(ప్రజాజ్యోతి):** వరంగల్ లో ఉన్న ఏకైక పేదల ఆసుపత్రి అయిన ఎంజీఎం లో రోగుల కోసం వచ్చే బంధువులు దగ్గర వాచ్మెన్ నుండి కాంపౌండర్ వరకు డబ్బులు దండుకుంటున్నారని దీంతో రోగి తరపు బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరంగల్ తూర్పు కాంటెస్ట్ ఎమ్మెల్యే ఎదులాపురం కార్తీక్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ పేదవాడికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన వరంగల్ మహాత్మాగాంధీ మెమోరియల్ ఆసుపత్రి ప్రస్తుతం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారింది. సర్కార్ ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని గొప్పలు చెబుతున్న, జరిగేది మాత్రం రోగుల బంధువుల జేబులకు పని చెప్పాల్సిన అవసరం ఉంటుంది, గేటు దగ్గర ఉండే వాచ్మెన్ నుండి లోపల ఉండే కాంపౌండర్ల వరకు ప్రతి అడుగులోనూ డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రసవం జరిగిన వార్డుల్లో ఈ దోపిడి మరీ దారుణంగా ఉంది, ఆడ శిశువు పుడితే ఒక రేటు, మగ శిశువుకు ఒక రేట్లు అంటూ నర్సులు ఆయావిభాగల సిబ్బంది బలవంతంగా వసూలు చేస్తున్నారు, డబ్బులు ఇవ్వని పక్షంలో రోగులను పట్టించుకోకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బెడ్ కావాలన్నా, రోగులను తరించే స్ట్రెక్చర్ కావాలన్నా, ప్రతిదానికి డబ్బు సమర్పించక తప్పలేని పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రిలో అడుగు పెట్టినప్పటి నుండి రోగిని డిశ్చార్జి చేసే వరకు ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్ చేసినట్లు కనిపిస్తుంది, ఈ ఆస్పత్రిలో సీసీ కెమెరా నిఘా పెంచి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికీ తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

## శ్రీ సీత రాముల ఊరేగింపు పర్వతగిరి లో ప్రత్యేక ఆకర్షణ..



**పర్వతగిరి, మార్చి 31 (ప్రజాజ్యోతి):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్వతగిరి మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాముని ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందంగా పుష్పాలతో అలంకరించిన శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణస్వామి విగ్రహాలను పల్లకిలో ప్రతిష్ఠించి సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగించారు. యువత సభ్యులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని డప్పులు, తాళాలు మోగిస్తూ ఊరేగింపుకు ఉత్సాహాన్ని జోడించారు. గ్రామమంతా భక్తి పరవశంతో కళకళలాడింది. ఊరేగింపు మార్గంలో పలు చోట్ల భక్తులకు పానకం, చల్లని నీరు, ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. గ్రామ ప్రజలు తమ ఇళ్ల ముందు మగ్గులు (రంగోలీలు) వేయడం, హారతులతో స్వాగతం పలకడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో శ్రీరామునికి సేవలందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీ వేణుగోపాలస్వామి యూత్ సభ్యులను గ్రామస్థులు అభినందించారు..

# రంగశాయిపేటలో కొనసాగుతున్న శ్రీరామనవమి వేడుకలు

- ఆరవ రోజు ఘనంగా పూర్ణాహుతి, బలిహరణ
- అలరించిన పారువేట సేవ, బండ్లు తిరుగుట(జాతర)





**వరంగల్ సిటీ, మార్చి 31(ప్రజా జ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో నెలకొని ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న తిరుకల్యాణ వేడుకలలో భాగంగా మంగళవారం ఆరవ రోజు పూర్ణహుతి, బలిహరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఆలయంలోని యాగశాలలో ఉదయం నిత్యార్చనలు, హోమాలు, వీధి ఉత్సవం అనంతరం పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా పూర్ణహుతి, బలిహరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఇంద్రాదుల నుంచి అష్టదిక్పాలకుల వరకు తృప్తి చెందేలా మంత్రోచ్చారణలు, గద్యపారనాలు, రాగ తాళాల నాదంతో ఆయా దిశల దేవతలకు బలులు సమర్పించారు. లోకానికి ఉపద్రవాలు రాకుండా, అతివృష్టి–అనావృష్టి వంటి ప్రకృతి విపత్తులు దూరంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది. వేద పండితులు బ్రహ్మశ్రీల గద్య తాళాలతో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, హృద్యంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు అలకకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పులిగిళ్ళ వెంకట రామనరసింహ శాస్త్రి మరియు రామ కృష్ణ శాస్త్రి ఇంటికి వేంచేశారు. సాయంత్రం పారువేట సేవ, బండ్లు తిరుగుట జాతర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేవాలయ స్థలదాతలు వద్దిరాజు శ్యాంసుందర రావు, ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు, ఈవో వెంకట్రావు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, ఆలయ ట్రస్ట్ సభ్యులు, ధర్మకర్తలు, కురుమ కరసేవకులు, మహిళా సేవకులు, శ్రీరామ భజన మండలి సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యారంగానికి విశిష్ట సేవలు అందించిన బైరి ప్రభాకర్

- ఘనంగా వీడ్కోలు పలికిన కళాశాల విద్యార్థులు, సిబ్బంది



**వరంగల్ సిటీ, మార్చి 31(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వరంగల్ ప్రిన్సిపాల్‌గా సేవలందించిన బైరి ప్రభాకర్ రిటైర్ కావడం విద్యా వర్గాలలో తీర్చలేని లోటుగా ఏర్పడింది.. దాదాపు 39 సంవత్సరాల పాటు విద్యారంగంలో ఆయన చేసిన సేవలు అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాయి. తన సేవా కాలంలో బైరి ప్రభాకర్ కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో నైపుణ్యాలు, నైతిక విలువలు, సమాజంపై బాధ్యత అనే భావనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా పాలిటెక్నిక్ విద్యార్థులను పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో కళాశాలలో క్రమశిక్షణ, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఆయన కృషి విశేషం. అధ్యాపక వర్గంతో సమన్వయం సాధిస్తూ, విద్యార్థులకు ఉత్తమమైన విద్యా వాతావరణాన్ని అందించడంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమైంది. బైరి ప్రభాకర్ మార్గదర్శకత్వంలో విద్యనభ్యసించిన అనేక మంది విద్యార్థులు ఈరోజు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచి, సమాజానికి సేవలందిస్తున్నారు. ఇది ఆయన విద్యా సేవలకు ప్రతిబింబంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో సహచరులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ప్రభాకర్ వసంతాదేవి దంపతులను ఘనంగా సన్మానించారు. ఆయన వినయం, క్రమశిక్షణ, విద్యాపట్ల అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. మొత్తంగా, బైరి ప్రభాకర్ రిటైర్మెంట్ విద్యారంగానికి ఒక పెద్ద లోటు అయినప్పటికీ, ఆయన అందించిన విలువలు, మార్గదర్శకత్వం భవిష్యత్తు తరాలకు చిరస్మరణీయంగా నిలిచే సంపదగా మిగిలిపోతాయి. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట పీఏసీఎస్‌లో రూ. 3.30 కోట్ల గోల్‌మాల్?

- నష్టాల్లో ఉన్నా లాభాల్లో ఉన్నట్లు తప్పుడు ఆడిట్ రిపోర్ట్!
- రీ-ఆడిట్ నిర్వహించాలని మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి డిమాండ్.



**చెన్నారావుపేట మార్చి 31 (ప్రజా జ్యోతి)** చెన్నారావు పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో భారీ ఆర్థిక అక్రమాలు చోటుచేసుకున్నాయని సుమారు రూ. 3.30 కోట్ల మేర ప్రజా ధనం దుర్వినియోగమైందని మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తప్పుడు ఆడిట్ నివేదికలు సృష్టించారని ధ్వజమెత్తుతూ తక్షణమే రీ–ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అధికారులకు వినతిపత్రం సమర్పించారు.లాభాల ముసుగులో భారీ నష్టం! సంఘం ఈ ఏడాది రూ. 3,30,14,720.40 ఆపరేషనల్ నష్టాన్ని చవిచూసినప్పటికీ ఆడిట్ సర్టిఫికేట్ No. 139/2024–25 లో మాత్రం రూ. 1.20 కోట్లకు పైగా నికర లాభం ఉన్నట్లు చూపడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని చెన్నారెడ్డి ఆరోపించారు. గత సంవత్సరాల నిల్వలను ప్రస్తుత నష్టంతో సర్దుబాటు చేసి సంఘం దివాళా తీసిన నిజాన్ని రైతుల నుండి దాచిపెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. సంఘం వివిధ సంస్థల నుండి తీసుకున్న అప్పులకు రూ. 2.20 కోట్ల వడ్డీ చెల్లించగా సభ్యుల నుండి వసూలు చేసింది కేవలం రూ. 29 లక్షలు మాత్రమే. ఈ భారీ వ్యత్యాసం రుణ నిర్వహణలో విఫలమైన తీరుకు అద్దం పడుతోందనీ అన్నారు.గోదాం మరమ్మతుల పేరుతో ఎలాంటి పారదర్శకమైన టెండర్లు లేకుండా క్షేత్రస్థాయి పరిశీలనలు జరపకుండానే రూ. 45,47,700 వెచ్చించినట్లు చూపడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయనీ భూమి కొనుగోలు వ్యవహారాల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి రైతులకు చెందాల్సిన కోట్లాది రూపాయల సొమ్మును దారి మళ్లించారని ఆరోపించారు.సంఘం మూలధనం కరిగిపోతున్నా రూ. 1.35 కోట్ల మొండి బకాయిలు ఎన్ పి ఏ ఎస్ ఉన్నా కూడా ఆడిట్ నిబంధనలకు విరుద్ధంగా బి గ్రేడ్ కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుత ఆడిట్ నివేదిక కేవలం మేనేజింగ్ కమిటీని బాధ్యతల నుండి తప్పించడానికి చేసిన ప్రయత్నంలా కనిపిస్తోందనీ డైరెక్టర్ ఆఫ్ కోఆపరేటివ్ ఆడిట్ వెంటనే స్పందించి ఈ తప్పుడు సర్టిఫికేట్‌ను రద్దు చేయాలనీ ఇతర జిల్లాకు చెందిన నిష్పాక్షిక అధికారి ద్వారా రీ–ఆడిట్ సివిల్ పనులపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలి. బాధ్యులపై చర్యలు తీసుకొని సొమ్మును రికవరీ చేయాలనీ అధికారులు స్పందించని యెడల రైతుల పక్షాన లోకాయుక్తను మరియు పిల్ ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం అని హెచ్చరించారు.